

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

బుధవారం 22-7-2026 www.prajajyothinews.com పేజీలు : 8



# పీఏసీఎస్‌ల బలోపేతానికి కృషి

## ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

నల్గొండ, జూలై 21

ఆలేరు నియోజకవర్గంలో పీఏసీఎ?సలను బలోపేతం చేస్తానని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. మంగళవారం మండలంలోని వంగపల్లి పీఏసీఎస్ చైర్మన్‌గా మోటకొండూర్ మండలంలోని వర్టూర్ గ్రామానికి చెందిన నెమ్మాని సుబ్రహ్మణ్యం ప్రమాణస్వీకరణ, పదవీ భ్యాతలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ఇప్పటి వరకు నియోజకవర్గంలో 8 పీఏసీఎ?సలు సొంతభవనాలు నిర్మించడానికి రూ. 20 కోట్లను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు మంజూరు చేయించినట్లు తెలిపారు. వంగపల్లిలో పీఏసీఎస్ భవనానికి సరియ్నైన స్థలం లేనందున మోటకొండూర్ మండల కేంద్రంలో నూతన భవన నిర్మాణానికి స్థలం కేటాయించామని, నూతన చైర్మన్ నెమ్మాని సుబ్రహ్మణ్యంతో కొబ్బరికాయ కొట్టి భూమి పూజలు చేసి పనులు ప్రారంభిస్తామని అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో పీఏసీఎ?సలు నిధులు రైతులకు సరియ్నైన రుణాలు, ఇవ్వకుండ సంఘాలను నిర్వీర్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పీఏసీఎస్ చైర్మన్లు అందరూ రైతులకు అందుబాటులో ఉంటూ ఎరువులు, యూరియా అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

# సన్నాల బోనస్ ఎప్పుడిస్తారు?





నల్గొండ, జులై 21:

రెండేళ్లుగా పండించిన సన్నరకం వరిధాన్యానికి సంబంధించిన బోనస్ డబ్బుల కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారు. ప్రభుత్వం రైతులు కొనుగోలు కేంద్రాల్లో విక్రయించే సన్నరకం వరి ధాన్యానికి క్వింటాకు రూ.500బోనస్ ఇస్తామన్న హామీ ఇచ్చింది. ఇది నమ్మి జిల్లాలోని రైతులు రెండేళ్లుగా యాసంగిలో సైతం సన్నరకం సాగు చేసి విక్రయించారు. 2025లో వానాకాలం సీజన్‌లో సన్నరకం ధాన్యం బోనస్, 2026లో యాసంగి సీజన్‌లో బోనస్ రైతుల ఖాతాలో జమ చేయలేదు. గతేడాది వానాకాలం సీజన్‌కు రూ.25.01కోట్లు, ఈ యేడాది యాసంగికి రూ.42.36లక్షలు మొత్తం రూ.25.43కోట్లు బోనస్ బకాయిలు పేరుకపోవడంతో ఎప్పుడు చెల్లిస్తారా అని రైతులు ఎదురుచూస్తున్నారు. రాష్ట్ర ఖజానాలో నిధులు లేకపోవడంతోనే రైతులకు బోనస్ చెల్లింపుల్లో ఆలస్యమవుతోందనేది బహిరంగ రహస్యమే. వానాకాలం సీజన్ ప్రారంభమై నెలన్నర అవుతోంది. పంటల సాగు కోసం పెట్టుబడులకు ఇబ్బందులు పడుతున్నా మంటూ రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటివరకు బోనస్ బ్యాంకు ఖాతాలో జమ కాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. బోనస్ డబ్బులు జమ చేసేందుకు ప్రభుత్వం సమాలోచనలు చేస్తోంది. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. రెండేళ్లకు సంబంధించిన బోనస్ నిధులు ప్రభుత్వం నుంచి విడుదలైన వెంటనే రైతుల ఖాతాల్లో జమచేస్తామని జిల్లా సివిల్‌సప్లయి శాఖ, సివిల్ సప్లయి కార్పొరేషన్ శాఖ అధికారులు రైతులకు వివరిస్తున్నారు.

- రెండేళ్లుగా అన్నదాతల ఎదురుచూపులు
- వర్షాకాలం సీజన్ మొదలై నెల గడుస్తున్నా అందని బోనస్
- ఒకవైపు ఎల్‌నినో.. ఇంకోవైపు డబ్బులకోసం రైతుల పాట్లు

# డ్రగ్స్‌కు బానిసలైతే భవిష్యత్తు శూన్యం

5 లో..

- యాదాద్రి-భువనగిరి అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ
- యువత లక్ష్యాలపైనే దృష్టి పెట్టాలి : డీఎస్పీ మధుసూదన్‌రెడ్డి
- డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం: చైర్‌పర్సన్ పావని రమేష్ గౌడ్
- చౌటుప్పల్‌లో పోలీస్, సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్ సదస్సు



చౌటుప్పల్, జులై 21 ( ప్రజా జ్యోతి ):

మాదకద్రవ్యాలకు అలవాటుపడితే యువత జీవితాలు పూర్తిగా నాశనమవుతాయని, డ్రగ్స్‌కు దూరంగా ఉన్నప్పుడే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని యాదాద్రి-భువనగిరి జిల్లా అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ హెచ్చరించారు. చౌటుప్పల్ సీఐ మన్మధకుమార్ ఆధ్వర్యంలో, పోలీస్ శాఖ - సుశీలమ్మ ఫౌండేషన్ సంయుక్త నిర్వహణలో యాంటీ డ్రగ్స్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.




4 లో..

# ప్రమాద రహిత సమాజమే లక్ష్యం

- హాలియాలో రోడ్లు భద్రతా కమిటీ అవగాహన సమావేశం
- సీఐ ఎస్.రాఘవ రావు

## నేత్ర పర్వంగా శ్రీ సుదర్శన హోమం



**హాలియా,జూలై21(ప్రజా జ్యోతి):** హాలియా పట్టణంలోని స్వయంభూ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ సుదర్శన స్వామి తిరునక్షత్రాన్ని పురస్కరించుకుని మంగళవారం శ్రీ సుదర్శన హోమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక భగవత్ ఆరాధన,పంచామృత అభిషేకాలను శాస్త్రోక్తంగా జరిపారు. అనంతరం అర్చకుల మంత్రోచ్చారణల నడుమ మూలమంత్ర హోమం కన్నుల పండుగగా సాగింది. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద గోష్టిని పంపిణీ చేశారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్న భక్తులు స్వామివారిని దర్శించుకుని తరించారు. కార్యక్రమంలో స్థానాచార్యులు గోవర్ధన రాఘవాచార్యులు,శ్రీనాథ చార్యులు,రావుల వెంకటేశ్వర్లు, చంద్రకళ,పద్మ,లావణ్య,దాస నాయక్,వరలక్ష్మి,విజయ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులకు ఉచిత కంటి వైద్య శిబిరం

### కంటి అద్దాల పంపిణీ.. ఉచిత శస్త్రచికిత్సలకు ఎంపిక



**భూదాన్ పోచంపల్లి, జూలై 21 (ప్రజాజ్యోతి):** పోచంపల్లి పద్మశాలి చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో, పోచంపల్లి ప్రొడ్యూసర్ కంపెనీ చైర్మన్ తడక రమేష్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో చేనేత కార్మికులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. శస్త్రచికిత్స అవసరమైన రోగులను గుర్తించి, వారికి ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించేలా ఏర్పాట్లు చేశారు. మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, చేనేత కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ప్రొడ్యూసర్ కంపెనీ చైర్మన్ తడక రమేష్ మాట్లాడుతూ, చేనేత కార్మికుల సంక్షేమానికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పోచంపల్లి చేనేత సహకార సంఘం అధ్యక్షుడు భారత లవ్ కుమార్, పద్మశాలి చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు, వెంకటరమణ సిల్క్ సహకార సంఘం అధ్యక్షుడు చింతకింది రమేష్, కౌన్సిలర్లు కొండమడుగు ఎల్లస్వామి, లింగస్వామి, మార్కండేశ్వర స్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు సీత సత్యనారాయణ, కార్మిక సంఘం మాజీ అధ్యక్షురాలు కర్నాటి అంజమ్మ, మంగళపల్లి శ్రీహరి, భోగా విష్ణు, పాలది యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వార్డ్ మెంబెర్ ఫోరమ్ హుజుర్ నగర్ ఇంచార్జిగా షైక్ బేబీ బాబు నియామకం



**పాలకవీడు, జులై 21(ప్రజా జ్యోతి ):** తెలంగాణ వార్డ్ మెంబెర్స్ ఫోరమ్ ఫౌండింగ్ ప్రెసిడెంట్ నాగబెల్లి జ్యోతి సహకారంతో, సూర్యాపేట జిల్లా వార్డ్ మెంబెర్స్ ఫోరమ్ ఇంచార్జి షైక్ నజీర్ పాషా ఆధ్వర్యంలో తెలంగాణ వార్డ్ మెంబెర్స్ ఫోరమ్ హుజుర్ నగర్ నియోజకవర్గ ఇంచార్జి గా షైక్ బేబీ బాబు ని నియమించారు. ఈ సందర్బంగాబేబీ బాబుఅట్లాడుతూ..నా పై నమ్మకంతో నాకు ఇచ్చిన ఈ బాధ్యతను,మీ అందరి సహాయ సహకారాలతో మీ అందరి మన్ననలు పొందేలా పని చేస్తానని తెలుపుతూ అందరికి ధన్యవాదములు తెలిపారు.

## పాలకీడు నూతన పోలీస్ స్టేషన్ భవన పరిశీలన.. సీఐ గజ్జె చరమందరాజు



**పాలకవీడు, జులై 21(ప్రజా జ్యోతి ):** నూతన పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి సంబంధించి, రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం రోజు హుజూర్ నగర్ సీఐ గజ్జె చరమంద రాజు స్థానిక ఎస్ ఐ కోటేష్ తో కలిసి పోలీస్ స్టేషన్ కొరకు ప్రతిపాదిత స్థలాన్ని, భవన డిజైన్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. రెండు ఎకరాల విస్తీర్ణంలో, రెండు కోట్ల ముప్పై ఎనిమిది లక్షల రూపాయల (?2.38 కోట్లు) అంచనా వ్యయంతో నిర్మించతలపెట్టిన ఈ నూతన పోలీస్ స్టేషన్ భవనంతో పాలకీడు మండల ప్రజల సుదీర్ఘకాల నిరీక్షణ ఫలించబోతోంది. ఆధునిక వసతులతో, విశాలమైన రెండు ఎకరాల ప్రాంగణంలో నిర్మించబోయే ఈ నూతన పోలీస్ స్టేషన్ భవనం అందుబాటులోకి వస్తే మండలంలో పోలీసు సేవలు ప్రజలకు మరింత చేరువవుతాయని, శాంతిభద్రతలు మరింత మెరుగ్గా అమలు జరుగుతాయని ఈ అక్టోబర్ నెలలో పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవం జరిపేలా ప్రణాళికా సిద్ధం చేసినట్టు హుజూర్ నగర్ సీఐ చరమందరాజు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## సరిహద్దు భద్రతపై ప్రత్యేక దృష్టి :ఎస్పీ నరసింహ

**- గంజాయి, అక్రమ ఇసుక రవాణాపై ప్రత్యేక నిఘా- సమస్యాత్మక గ్రామాలపై నిరంతర పర్యవేక్షణ**

**- సీఎస్ఆర్ నిధులతో సీసీ కెమెరాల ఏర్పాటు**




**చింతలపాలెం, జూలై 21 (ప్రజా జ్యోతి):** సూర్యాపేట జిల్లా చింతలపాలెం పోలీస్ స్టేషన్‌లో జిల్లా ఎస్పీ నరసింహ (ఐపీఎస్) మంగళవారం వార్షిక తనిఖీలు నిర్వహించారు. పోలీస్ స్టేషన్ రికార్డులు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి, శాంతిభద్రతల నిర్వహణ, సిబ్బంది పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ సరిహద్దులో కృష్ణానది ఒడ్డున ఉన్న ఈ ప్రాంతం భద్రతా పరంగా అత్యంత కీలకమైనదని తెలిపారు. చింతలపాలెం పరిధిలో సిమెంట్ పరిశ్రమలు, సోలార్ ప్రాజెక్టులు, పులిచింతల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం, రిజర్వ్ ఫారెస్టులు, మైనింగ్ కార్యకలాపాలు ఉండటంతో ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నామని చెప్పారు. సమస్యాత్మక గ్రామాలైన కిష్టాపురం, పీక్లా నాయక్ తండా, తమ్మారం, గుడి మల్కాపురం ప్రాంతాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోందని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదవుతున్న నేరాలు, వాటి దర్యాప్తు, బాధితులకు సత్వర న్యాయం అందించడం, పోలీసుల స్పందన తీరును నిరంతరం సమీక్షిస్తున్నామని పేర్కొన్నారు. కొత్తగా నిర్మాణంలో ఉన్న పోలీస్ స్టేషన్ భవన పనులను డీఎస్పీ, సీఐ, ఎస్ఐలు ప్రతి వారం పర్యవేక్షిస్తున్నారని, పనులు పూర్తికాగానే స్టేషన్‌ను శాశ్వత భవనంలోకి మార్చనున్నట్లు వెల్లడించారు. సరిహద్దు ప్రాంతం కావడంతో గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా తదితర చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించామని, అక్రమ మార్గాలను గుర్తించి కట్టడి చేస్తున్నామని ఎస్పీ తెలిపారు. అదేవిధంగా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) నిధులతో పోలీస్ స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామని, త్వరలో వాటిని ప్రారంభిస్తామని చెప్పారు. ప్రజలకు మరింత చేరువగా పోలీస్ సేవలు అందించడంతో పాటు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని ఎస్పీ నరసింహ స్పష్టం చేశారు. అనంతరం పోలీస్ సిబ్బందితో కలిసి నూతనంగా నిర్మిస్తున్న పోలీస్ స్టేషన్ భవన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వెంట కోదాడ డివిజన్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ఇన్చార్జ్ సీఐ రామకృష్ణారెడ్డి, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ మగ్దూమ్ అలీ, ఎస్ఐ పరమేష్, స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐ రాంబాబు, స్టోర్ ఆర్ఎస్ఐ అన్వర్, డిసిఆర్బి సిబ్బంది అంజన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, ఎస్పీ సీసీ సందీప్, టెక్నికల్ టీమ్ కానిస్టేబుల్ సురేందర్ రెడ్డి, స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## రహదారి భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలి

### ఎస్ఐ తేజస్విని




**నడిగూడెం , జులై 21, ప్రజా జ్యోతి:** రోడ్డు భద్రతా నియమాలు వాహనదారులు తప్పక పాటించాలని ఎస్సై తేజస్విని అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో గల ప్రధాన రహదారిపై వాహనదారులకు రహదారి భద్రత నియమాల గురించి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ తేజస్విని మాట్లాడుతూ వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలని, ద్విచక్ర వాహనాలపై త్రిబుల్ రైడింగ్ చేయరాదని, శబ్ద కాలుష్యం వచ్చే వాహనాలను నడపరాదని ఆమె సూచించారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ సిబ్బంది వాహనదారులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో శీతల భవాని పండుగ

**-శీతల తల్లి ఆశీస్సులు గ్రామ ప్రజల పై ఉండాలి**

**-చెన్నాయి పాలెం సర్పంచ్ భూక్యా రవీందర్ నాయక్**



**మఠంపల్లి జూలై 21 (ప్రజా జ్యోతి) :** మఠంపల్లి మండలం ఉమ్మడి చెన్నై పాలెం గిరిజనుల సాంప్రదాయం ప్రకారం శీతల భవాని పండుగ సందర్భంగా చెన్నాయి పాలెం సర్పంచ్ భూక్యా రవీందర్ నాయక్ పాల్గొని గ్రామంలో వర్షాలు సమృద్ధిగా కురిసి, పశుసంపద వృద్ధి చెందాలని జరుపుకునే ప్రకృతి ఆరాధన పండుగనే సీత్లా పండుగ అని అంటారు.సకాలంలో వర్షాలు పడాలని, కుటుంబాలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఈ పండుగ రోజున బంజారాలు ఏడుగురు కుల దేవతల్లో ఒకరైన శీతల భవానిని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.ఈ సందర్భంగా ఉదయం నుంచి మహిళలు ప్రత్యేక పూజలు చేస్తారు. గ్రామ పెద్దలు,పూజారి (నాయక్) ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు, సంప్రదాయ నృత్యాలు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బానోతు నాగు నాయక్,వార్డు సభ్యులు భూక్యా గోవర్ధన్ నాయక్, బాణోతు నాగార్జున నాయక్, గ్రామ పెద్దలు భూక్యా స్వామి నాయక్, భూక్యా మంగు నాయక్, తండ నాయక్ భూక్యా రవి నాయక్, కార్బరి బానోతు అలీ నాయక్,యూత్ నాయకులు మలోతు రవీందర్ నాయక్,బానోతు సతీష్ నాయక్,బానోతు ఈశ్వర్ నాయక్,భూక్యా రవి నాయక్,బానోతు అఖిల్ నాయక్ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంచార్జి తదితరులు పాల్గొన్నారు.

## రహదారి భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలి

**ఎస్ఐ తేజస్విని**

**నడిగూడెం , జూలై 21, ప్రజా జ్యోతి:** రోడ్డు భద్రతా నియమాలు వాహనదారులు తప్పక పాటించాలని ఎస్సై తేజస్విని అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో గల ప్రధాన రహదారిపై వాహనదారులకు రహదారి భద్రత నియమాల గురించి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ తేజస్విని మాట్లాడుతూ వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలని, ద్విచక్ర వాహనాలపై త్రిబుల్ రైడింగ్ చేయరాదని, శబ్ద కాలుష్యం వచ్చే వాహనాలను నడపరాదని ఆమె సూచించారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ సిబ్బంది వాహనదారులు పాల్గొన్నారు.

## సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు నకిరకంటి పెద్ద ఈదయ్య మృతి



**పెన్ పహాడ్ జులై 21(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన సీనియర్ కమ్యూనిస్టు (సిపిఐఎంఎల్ పార్టీ చంద్ర పుల్లారెడ్డి వర్గం) నాయకుడు నకిరేకంటి పెద్ద ఈదయ్య ( 75) సోమవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. ఈయన భార్య రెండు సంవత్సరాల మృతి చెందింది. ఇద్దరు కుమార్తెలు స్వరూపరాణి. చైతన్య ఉన్నారు.మంగళవారం జరిగిన ఈయన అంత్యక్రియల్లో మృతదేహం పై పుష్పగుచ్చా ఉంచి వివిధ పార్టీ లనాయకులు కార్యకర్తలు సంతాపం తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో, సీనియర్ జర్నలిస్ట్ ధ నియాకుల వెంకటేశ్వర్లు. గ్రామసర్పంచ్ ముత్తినేని శ్రీనివాస్. మాజీ లిఫ్ట్ చైర్మన్ ధనియాకుల సత్యనారాయణ . జిపి గ్రామపంచాయతీల వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షుడు ధనియాకుల శ్రీనివాస్. మండలపార్టీ అధ్యక్షుడు నకిరేకంటి నరసయ్య. జిల్లా మహిళా సంఘం నాయకురాలు పిండిపోలు సత్తెమ్మ . పశ్య నిర్మల. నకిరేకంటి కేకే వెంకన్న. వెంకటేశ్వర్లు. మీసాల సైదులు. నకిరేకంటి మట్టయ్య . బజారు . మీసాల సైదులు. నకిరేకంటి పెద్ద సోమయ్య. రేషన్ డీలర్లు మీసాల వెంకటయ్య . నకిరేకంటి వెంకటయ్య. బచ్చలకూరి సైదులు.ఎగ్గడి రంగయ్య. మేకల అంతయ్య. రామినేని ఆనంద్. ఉన్నారు.

# సీసీ కెమెరాలతో నేరాలకు చెక్!

**- ఆరెగూడెంలో వివిఆర్ ఆర్గానిక్స్ పరిశ్రమ సౌజన్యంతో రూ. 5 లక్షలతో సీసీ కెమెరాల ఏర్పాటు**

**- రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ, డీఎస్పీ మధుసూదన్ రెడ్డి**



**చౌటుప్పల్, జూలై 21 (ప్రజా జ్యోతి):** సీసీ కెమెరాల ఏర్పాటు నేరాల నియంత్రణకు ఎంతగానో దోహదపడుతుందని యాదాద్రి-భువనగిరి జిల్లా అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ తెలిపారు. చౌటుప్పల్ మండలం ఆరెగూడెం రెవిన్యూ పరిధిలోని వివిఆర్ ఆర్గానిక్స్ పరిశ్రమ ఎండీ గాదె బక్కిరెడ్డి సహకారంతో రూ. 5 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను చౌటుప్పల్ డీఎస్పీ మధుసూదన్ రెడ్డితో కలిసి ఆయన మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. సామాజిక బాధ్యతతో వివిఆర్ ఆర్గానిక్స్ పరిశ్రమ ముందుకు వచ్చి సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించడం అభినందనీయమన్నారు. ఆధునిక కాలంలో నేరాల అదుపునకు సీసీ కెమెరాలు మూడో కన్నులా పనిచేస్తాయని, నేరాలను అరికట్టడంతో పాటు కేసుల దర్యాప్తు వేగవంతం చేయడానికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.అనంతరం డీఎస్పీ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. పరిశ్రమల పరిసర ప్రాంతాల్లో వివిఆర్ ఆర్గానిక్స్ ప్రతినిధులు చొరవ తీసుకుని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల శాంతిభద్రతల పరిరక్షణ సులువవుతుందన్నారు. నేర రహిత సమాజ స్థాపనకు ఇతర వ్యాపారవేత్తలు, గ్రామస్తులు కూడా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి-భువనగిరి అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ, చౌటుప్పల్ డీఎస్పీ మధుసూదన్ రెడ్డి, సీఐ మన్మథ కుమార్, స్థానిక సర్పంచ్ ధనలక్ష్మి వెంకట్ రెడ్డి, ఉపసర్పంచ్ సత్యనారాయణ, వార్డు సభ్యులు, వివిఆర్ ఆర్గానిక్స్ ఎండీ గాదె బక్కిరెడ్డి, మేనేజర్ సూర్యంటి శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ సిబ్బంది మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# తుది శ్వాస విడిచే వరకు పార్టీ కోసమే

**- నాగన్న సేవలు మరువలేనివి - ఇంటి పేరును అరుణోదయగా మార్చుకున్న కమిట్మెంట్ ఉన్న వ్యక్తి**

**- పార్టీ కోసం 50 సంవత్సరాలు సుదీర్ఘ ప్రయాణం - మండల కేంద్రంలో నాగన్న సంతాప సభ**



**నూతనకల్.. జూలై 21 (ప్రజా జ్యోతి):** సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులుగా అరుణోదయ నాగన్న పార్టీకి చేసిన సేవలు మరువలేనివని అరుణోదయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉదయగిరి కొనియాడారు.. మంగళవారం మండల కేంద్రంలో కామ్రేడ్ సామ నర్సిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన అరుణోదయ నాగన్న సంతాప సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై.. నాగన్న చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.. అనంతరం సభా ప్రాంగణంలో రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా, అరుణోదయ వ్యవస్థాపకులుగా, కవిగా, గాయకునిగా, రచయితగా, కళాకారుడిగా అనేక సేవలు అందించిన గొప్ప కమిట్మెంట్ ఉన్న కార్యకర్త అని కొనియాడారు.. తన ఇంటి పేరుని అరుణోదయగా మార్చుకొని గత 50 సంవత్సరాల కాలం నుండి రైతు కూలీలు కార్మికులు పీడిత ప్రజలు అన్ని వర్గాల ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా తన ఆటపాటలతో ప్రజలను మేల్కొలిపడమే కాకుండా ఎంతో మందిని పోరాటాల వైపు నడిపించిన మహనీయుడు అని అన్నారు.. నాగన్న ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు పోరాడాలని పిలుపునిచ్చారు.. ఈ దేశంలో దోపిడి పీడనలు అసమానతలు లేని, మనిషిని మనిషి దోచుకునేసమాజం లేని రాజ్యం రావాలని సమసమాజ స్థాపనే ధ్యేయంగా నిత్యనిర్బంధాలను రాజ్య హింసను ఎదురుకొని పేద ప్రజల కోసం తాను నమ్మిన సిద్ధాంతం కోసం చివరి శ్వాస వరకు తన ఆట పాటలతో పోరాటాలతో పాలుపంచుకొని వందలాది మంది కార్యకర్తలను పోరాటాల వైపు నడిపించిన నిజమైన కమ్యూనిస్టుగా అని వివరించారు.. నీతిగా నిజాయితీగా నిలిచిన ఆదర్శమూర్తి కామ్రేడ్ అరుణోదయ నాగన్న అని, ఆయన బాటలో మనమందరం నడవాలని కోరారు.. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఎస్ వి కె లో ఈనెల 25న ఉదయం 10 గంటలకు జరుగు నాగన్న సంతాప సభలో రైతు కూలీలు, కవులు, కళకారులు, రచయితలు, మేధావులు, అభ్యుదయవాదులు, యువకులు, మహిళలు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రేపాక లింగయ్య, స్పందన కళావేదిక కన్వీనర్ సాపాది వెంకటరెడ్డి, అరుణోదయ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కాంచనపల్లి సైదులు, ఎర్ర ఉమేష్, జిల్లా కమిటీ సభ్యులు గండు నగేష్, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కునుకుంట్ల సైదులు, ఈఏఐకెఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శంకర్, ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు, పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి, జిల్లా ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్, దగ్గుల మల్లయ్య, మున్నా అశోక్, బుచ్చయ్య, గంట కార్తీక్ తదితరులు పాల్గొన్నారు..

# ఇంకుడు గుంతలతోనే మురుగునీటి సమస్యకు పరిష్కారం

**పెన్‌పహాడ్ ఎంపీడీఓ ఏ. జానయ్య**

**పెన్‌పహాడ్, జూలై 21(ప్రజా జ్యోతి):** ఇంకుడు గుంతల నిర్మాణంతోనే గ్రామాల్లో మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పెన్‌పహాడ్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ. జానయ్య తెలిపారు. మండల పరిధిలోని మాచారం గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టనున్న ఇంకుడు గుంతల (సోకేజ్ ఛానల్) నిర్మాణ పనుల మార్కింగ్ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ ఇటికాల శ్రీనుతో కలిసి ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ



జానయ్య మాట్లాడుతూ.. మురుగునీటి నివారణతో పాటు భూగర్భ జలాల పెంపునకు ఈ గుంతలు ఎంతో దోహదపడతాయని, ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉపాధి హామీ నిధులతో చేపట్టే ఈ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, గడువులోగా పూర్తి చేయాలని క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ అజీజ్ ఉన్నిసా, ఏపీఓ రవి, టీఏ ఏక స్వామి, సెక్రటరీ వెంకటలక్ష్మి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# పోచంపల్లి చేనేతకు ప్రభుత్వ ప్రోత్సాహం అవసరం

**- తెలుగు అకాడమీ చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ**

**భూదాన్ పోచంపల్లి, జూలై 21(ప్రజాజ్యోతి):** తెలుగు అకాడమీ చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ మంగళవారం భూదాన్ పోచంపల్లి చేనేత కేంద్రాన్ని సందర్శించారు. చేనేత కార్మికుల స్థితిగతులను తెలుసుకునేందుకు వచ్చిన ఆయన స్థానిక చేనేత సహకార సంఘాన్ని సందర్శించి, అక్కడ తయారవుతున్న చేనేత ఉత్పత్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా సహకార సంఘం అధ్యక్షుడు భారత లవకుమార్ ప్రొఫెసర్ వెంకట్ నారాయణను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందిన పోచంపల్లి చేనేత పరిశ్రమను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక విధానాలు రూపొందించి, చేనేత కార్మికులకు అన్ని విధాలుగా ప్రోత్సాహం అందించాలని ప్రొఫెసర్ వెంకట్ నారాయణ




కోరారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ తడక యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద రహిత సమాజమే లక్ష్యం

**- హాలియాలో రోడ్లు భద్రతా కమిటీ అవగాహన సమావేశం - సీఐ ఎస్.రాఘవ రావు**

**హాలియా,జూలై21(ప్రజా జ్యోతి):** ప్రజల సహకారంతోనే ప్రమాద రహిత సమాజాన్ని నిర్మించేందుకు ముందుకు సాగుతున్నామని హాలియా సీఐ రాఘవరావు తెలిపారు. మంగళవారం హాలియా మున్సిపల్ కార్యాలయంలో మిషన్ ఆర్ ఆర్ ఆర్ కార్యక్రమంలో భాగంగా ఎస్ ఐ సాయి ప్రశాంత్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఐ హాజరై మాట్లాడుతూ




ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల్లో రవాణా నిబంధనలపై విస్తృత అవగాహన కల్పిస్తూ పోలీస్ శాఖకు ప్రజల సహకారం తోడైతేనే ప్రమాదరహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో హాలియా మున్సిపల్ వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్,కౌన్సిలర్ రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి పౌరుడి ప్రాథమిక బాధ్యతని ప్రయాణాల్లో ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్,నాలుగు చక్రాల వాహన దారులు సీట్ బెల్ట్ ధరించాలని ఆయన స్పష్టం చేశారు.మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం,ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన వలనే అమూల్యమైన కుందూరు వెంకట్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు రావుల శ్రీనివాస్ యాదవ్,కౌన్సిలర్లు చెరుపల్లి ముత్యాలు,కౌన్సిలర్ ప్రతినిధులు నకిరేకంటి సైదులు, చిట్టిప్రోలు కరుణ సాగర్, ఎడవల్లి రంజిత్,మున్సిపల్ అధికారులు,ప్రజా ప్రతినిధులు, రోడ్డు భద్రతా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పైప్ లైన్ ఏర్పాటుకు నిధులు మంజూరు

**మోతె, జూలై 21 (ప్రజా జ్యోతి):** మోతె మండలంలోని రాఘవపురం ఎక్స్ రోడ్ గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి రూ.3 లక్షల వ్యయంతో బోర్‌వెల్, పైప్‌లైన్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేశారు. ఇందుకు సంబంధించిన మంజూరు పత్రాన్ని మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి గ్రామ సర్పంచ్ కోల లింగయ్య గౌడ్‌కు



అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పందిళ్లపల్లి పుల్లారావు, గ్రామ సర్పంచ్ కోల లింగయ్య గౌడ్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కనుల పండువగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి పుష్ప అలంకరణం



**నార్కట్ పల్లి, జూలై 21 ( ప్రజా జ్యోతి ):** మంగళవారం సందర్భంగా స్ఫూర్తి కాలేజీ దగ్గర గురిజ అశోక్ స్వామి నిర్మాణం చేసిన శ్రీరేణుకఎల్లమ్మ కాళీ మాత దేవాలయంలో మంగళ వారం రోజున ఆలయ వ్యవస్థాపకులు గురిజ అశోక్ స్వామి ఆలయ ప్రధానఅర్చకులు బ్రహ్మశ్రీ ఉత్తర పల్లి నరసింహాచార్యుల ఆధ్వర్యంలోప్రత్యేక పూజలు నిర్వహించారు ముందుగా గణపతి పూజ పుణ్యాహవాచనం అమ్మవారికి పంచామృత అభిషేకం శ్రీ ఆంజనేయస్వామికి సిందూర లేపనం అమ్మవారికి నూతన పట్టు వస్త్రాలు వివిధ రకాల పూల మాలలతో దండలు వేసి లక్ష పుష్ప అర్చన బోనాలు సమర్పించి గుగ్గిలం మైసాక్షి పోగలతో అమ్మవారి దర్శనం కనుల పండువగా జరిగింది భక్తులు పూనకాలతో వారి మొక్కులు చెప్పుకున్నారు తరువాత తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో సహాయ అర్చకులు ఉత్తర పల్లి మణికంఠ చార్యులు అమ్మవారిని పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు అర్చకులు అందోజు అమరేందర్ చార్యులుచోల్లేటి పవన్ కుమార్ శర్మ మానోజునవీన్ శర్మ కొత్తపేట నర్సింహ్మాచార్యులు మరియు ఉపేందర్ చారి (చార్రి) పరమేష్ గురిజ రామచంద్రుడు గురిజ క్రాంతి గణేష్ సతీష్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ



**హాలియా,జూలై21(ప్రజా జ్యోతి):** హాలియాలోని తెలంగాణ ప్రభుత్వ ప్రాథమిక బాలికల వసతి గృహంలో విద్యార్థినులకు ఉచిత పుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ మండల పార్టీ అధ్యక్షులు వార్డు కౌన్సిలర్ కుందూరు వెంకట్ రెడ్డి,2వ వార్డు కౌన్సిలర్ నకిరేకంటి అన్నపూర్ణ-సైదులు హాజరై బాలికలకు పాఠ్య సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ విద్యా సమాజాభివృద్ధికి మూలస్తంభమని,ఆర్థిక ఇబ్బందులు చదువుకు ఆటంకం కాకూడదనే ఉద్దేశంతోనే పుస్తకాలు పంపిణీ చేపట్టామన్నారు.విద్యార్థినులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు.ప్రజాప్రతినిధుల ప్రోత్సాహానికి బాలికలు, వసతి గృహ సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

## పెండ్యాల దేవయ్య -ఎల్లమ్మ లక్ష్మమ్మ జ్ఞాపకార్థంగా అన్నదానం



**నార్కట్ పల్లి జూలై 21( ప్రజా జ్యోతి)::** గ్రామం, పారడ, కట్టంగూర్ మండలం వాస్తవ్యులు కీ శే పెండ్యాల దేవయ్య - ఎల్లమ్మ -లక్ష్మమ్మ జ్ఞాపకార్థంగా వారి మనవళ్లు మానవరాళ్లు కలిసి భిక్షాటన చేసే వారికీ,నిరుపేదలకు, బాటసారులకు, నిస్సహాయులకు 100మందికి మనం స్వచ్ఛంద సంస్థ ద్వారా 604 రోజున అన్నదానం చేయడం జరిగింది.కుటుంబ సభ్యులు మాట్లాడుతూ వారు మా ఇంటి పెద్దలు, పితృదేవతలు, వారి దీవెనలు మా ముందు తరాలకు కావాలి కాబట్టి వారు మా నుండి దూరమైనా, జ్ఞాపకాలు చెరిగిపోలేదు, మేం ఆర్థికంగా లేకపోయినా ఇతరులకు సహాయం చేసే స్నేహ గుణం నేర్పారు, ఆ స్ఫూర్తి తోనే ఈ రోజు 100 మంది నిరుపేదల ఆకలి తీర్చటం జరిగింది.ఎప్పటికి ఇలాగే జరుపుతాం అని తెలియజేసారు.ఈ కార్యక్రమం లో గుంటూరి ఈశ్వర్ రావు విక్రమాచారి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను బర్తరఫ్ చేయాలి

**ఏఐకేఎంఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు బుర్కా వెంకటయ్య డిమాండ్**

**కొత్తగూడ జులై 21 ప్రజాజ్యోతి**

నీట్ పరీక్ష పత్రం లీక్ అయిందనే పేరుతో పరీక్ష రద్దు చేయడం ద్వారా 22 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చెలగాట మాడిందని, దీనికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను తక్షణమే మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని ఏఐకేఎంఎస్ గౌరవ జిల్లా అధ్యక్షులు బుర్కా వెంకటయ్య డిమాండ్ చేశారు. పార్టీ కేంద్ర కమిటీ పిలుపుమేరకు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. లక్షల రూపాయలు ఖర్చుపెట్టి, సంవత్సరాల తరబడి కష్టపడి పరీక్ష రాసిన విద్యార్థులు దాన్ని రద్దు చేయడం వలన తీవ్ర మానసిక ఆందోళనకు గురయ్యారని, నీట్ పరీక్ష రద్దు కారణంగా ఇప్పటివరకు 20 మంది మరణించారని, దీనికి కేంద్ర ప్రభుత్వం, ప్రధానంగా కేంద్ర విద్యా శాఖ మంత్రి బాధ్యత వహించాల్సి ఉందని ఆయన అన్నారు. దీని గురించి కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని, గత కొన్ని నెలలుగా విద్యార్థి, యువజనులు దేశవ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తున్నప్పటికీ కేంద్రం స్పందించలేదని మండిపడ్డారు. ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద సామాజిక వేత్త సోనం వాంగ్ చుక్ ఆమరణ నిరాహార దీక్ష సాగించినా ప్రభుత్వం పట్టించుకోలేదని, ఎలాంటి చర్చలు లేకుండానే ఆ దీక్షను భగ్నం చేశారని ఆయన విమర్శించారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను డిమాండ్ చేస్తూ ఢిల్లీలో పార్లమెంటు వరకు ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థి, యువకులపై పాశవికంగా లాఠీచార్జి చేసి, భాష్ప వాయు గోళాలు ప్రయోగించి అనేక మందిని గాయపరిచారని, వందలాదిమందిపై తప్పుడు కేసులు బనాయించారని ఆరోపించారు. జరిగిన తప్పిదానికి బాధ్యత వహించాల్సిన కేంద్ర ప్రభుత్వం బాధితులపైనే నిందలు వేస్తూ దమనకాండకు పూనుకుంటున్నదని ఆయన అన్నారు. విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించి, నిరుద్యోగుల జీవితాలతోచెలగాటమాడుతున్న కేంద్ర ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బేసిజానికి పోకుండా కేంద్ర విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను మంత్రివర్గం నుండి తొలగించాలని, నీట్ రద్దు కారణంగా మరణించిన 20 మంది కుటుంబాలకు కోటి రూపాయల చొప్పున సహాయం అందించాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే దేశవ్యాప్తంగా మరింత ఉధృతంగా ఉద్యమాలు వస్తాయని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బుర్కా బుచ్చి రాములు, పసునూరి రాజమల్లు, భూక్య పూర్ణచందర్, భూక్యా రాంసింగ్, యాప వెంకటయ్య, తాళ్లపెల్లి ప్రభాకర్, అయిలబోయిన నరేష్, వెంకన్న, మంగ్య, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో మెగా హెల్త్ క్యాంప్

**కేసముద్రం, జూలై 21(ప్రజాజ్యోతి):**

కేసముద్రం మండలం కల్వల మోడల్ స్కూల్లో ప్రిన్సిపాల్ పరిమి నవీన్ ఆధ్వర్యంలో మంగళ వారం నాడు మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్ 71 మంది విద్యార్థులను పరీక్షించి జలుబు, దగ్గు, జ్వరంతో ఉన్న విద్యార్థులకు మందు మాత్రలు స్థానికులు పంపిణీ చేశారు. విద్యార్థులు శుభ్రతను పాటించవలసింది సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది కాబట్టి అన్నం తినే ముందు సబ్బుతో చేతులు శుభ్రంగా కడగాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ కేర్ ప్రవళిక, ఆశా కార్యకర్తలు నాగమణి, పూజారి పద్మ, స్టాఫ్ నర్స్ తరుణ్ ఉపాధ్యాయులు చంద్రశేఖర్, ఫిలిప్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాత పద్ధతిలో జాతీయ ఉపాధి హామీ పథకాన్ని అమలుపరచాలి

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సాదుల శ్రీనివాస్**

**బయ్యారం జులై 21 ప్రజా జ్యోతి**

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలోలి స్థానిక వేజేళ్ళ సైదులు రావు భవనంలో 35వ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభ బల్లెం ఆనందరావు, వల్లాల వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సాదుల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో పేదలకు ఉపాధి కల్పించి, వలసలు తగ్గించాలనే ఉద్దేశంతో తీసుకువచ్చిన జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి పేదల పొట్ట కొట్టే విధంగా మోడీ ప్రభుత్వం వి బి జి రామ్ అనే నూతన పథకాన్ని తెచ్చిందని విమర్శించారు. భవిష్యత్తులో కష్టజీవులకు ఉపాధి అందుకుండా చేయాలని ఉద్దేశంతో ఈ పథకం తీసుకువచ్చారని పేర్కొన్నారు.

# డ్రగ్స్‌కు బానిసలైతే భవిష్యత్తు శూన్యం

- యాదాద్రి-భువనగిరి అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ- యువత లక్ష్యాలపైనే దృష్టి పెట్టాలి : డీఎస్పీ మధుసూదన్‌రెడ్డి
- డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం: చైర్‌పర్సన్ పావని రమేష్ గౌడ్
- చౌటుప్పల్‌లో పోలీస్, సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్ సదస్సు





**చౌటుప్పల్, జులై 21 ( ప్రజా జ్యోతి ):** మాదకద్రవ్యాలకు అలవాటుపడితే యువత జీవితాలు పూర్తిగా నాశనమవుతాయని, డ్రగ్స్‌కు దూరంగా ఉన్నప్పుడే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని యాదాద్రి-భువనగిరి జిల్లా అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ హెచ్చరించారు. చౌటుప్పల్ సీఐ మన్మథకుమార్ ఆధ్వర్యంలో, పోలీస్ శాఖ - సుశీలమ్మ ఫౌండేషన్ సంయుక్త నిర్వహణలో యాంటీ డ్రగ్స్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. డ్రగ్స్ వ్యసనానికి బానిసైతే ఆరోగ్యం, కుటుంబం, జీవిత లక్ష్యాలు అన్నీ నాశనమవుతాయని, ఒక్కసారి ఈ ఊబిలో పడితే బయటపడటం చాలా కష్టమని ఆందోళన వ్యక్తం చేశారు. **- యువత లక్ష్యాలపైనే దృష్టి పెట్టాలి: డీఎస్పీ మధుసూదన్‌రెడ్డి** :యువత చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా చదువు, క్రీడలు, నైపుణ్యాల పెంపుపైనే దృష్టి పెట్టాలని చౌటుప్పల్ డీఎస్పీ మధుసూదన్‌రెడ్డి సూచించారు. డ్రగ్స్ సరఫరా లేదా వినియోగంపై ఎవరికైనా సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. **- డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం: మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్** :మాదకద్రవ్యాల నిర్మూలన కేవలం పోలీసుల బాధ్యతే కాదని, యువత, తల్లిదండ్రులు, ప్రజలందరూ కలిసికట్టుగా పోరాడాలని చౌటుప్పల్ మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ పిలుపునిచ్చారు. పాఠశాలలు, కళాశాలల్లో విస్తృతంగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ, డీఎస్పీ మధుసూదన్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్, ఈగిల్ ఫోర్స్ సీఐ రాం ప్రసాద్, చౌటుప్పల్ సీఐ మన్మథ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ గోషిక వినయ్ కుమార్, ఏఎంసీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనా రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నాయక్, ఎంఈఓ గురువారావు, సుశీలమ్మ ఫౌండేషన్ సభ్యులు,పోలీస్ సిబ్బంది,ఉపాధ్యాయులు, విద్యార్థులు భారీ పాల్గొన్నారు.



## కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను

# ప్రభుత్వం నుండి బర్తరఫ్ చేయాలి

**మహబూబాబాద్ ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి జులై 21**

నీట్ పరీక్ష పత్రం లీక్ అయిందనే పేరుతో పరీక్ష రద్దు చేయడం ద్వారా 22 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడిన కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను తక్షణమే మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. పార్టీ కేంద్ర కమిటీ పిలుపుమేరకు ఈరోజు మహబూబాబాద్ తహసిల్దార్ కార్యాలయం ముందు నిర్వహించిన ధర్నా ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ లక్షల రూపాయలు ఖర్చుపెట్టి సంవత్సరాలు తరబడి కష్టపడి పరీక్ష రాసిన విద్యార్థులు దాన్ని రద్దు చేయడం వలన తీవ్ర మానసిక ఆందోళనకు గురయ్యారని, నీట్ పరీక్ష రద్దు కారణంగా ఇప్పటివరకు 20 మంది మరణించారని, దీనికి కేంద్ర ప్రభుత్వం, ప్రధానంగా కేంద్ర విద్యా శాఖ మంత్రి బాధ్యత వహించాల్సి ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని, గత రెండు నెలలుగా కాక్రోచ్ జనతా పార్టీ, విద్యార్థి యువజనులు దేశవ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించలేదని, ఢిల్లీ జంతర్మంతర్ వద్ద సామాజిక వేత్త సోనం వాంగ్ చుక్ 20 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్ష సాగించినా ప్రభుత్వం పట్టించుకోలేదని, ఎలాంటి చర్చలు లేకుండానే ఆ దీక్షను భగ్నం చేశారని ఆయన అన్నారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను డిమాండ్ చేస్తూ నిన్న ఢిల్లీలో పార్లమెంటు వరకు ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థి,యువకులపై పాశవికంగా లాఠీచార్జి చేసి, భాష్ప వాయు గోళాలు ప్రయోగించి అనేక మందిని గాయపరిచారని, వందలాదిమందిపై తప్పుడు కేసులు బనాయించారని ఆయన ఆరోపించారు. బిజెపి వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్తేను అరెస్టు చేసి ఎక్కడ ఉంచారో కూడా చెప్పడం లేదని ఆయన అన్నారు. జరిగిన తప్పిదానికి బాధ్యత వహించాల్సిన కేంద్ర ప్రభుత్వం బాధితులపైనే నిందలు వేస్తూ ధమన కాండకు పూనుకుంటున్నదని ఆయన అన్నారు. విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించి, నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న కేంద్ర ప్రభుత్వం కు తగిన మూల్యం చెల్లించక తప్పదని ఐలయ్య హెచ్చరించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బేసిజానికి పోకుండా కేంద్ర విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను మంత్రివర్గం నుండి తొలగించాలని, నీట్ రద్దు కారణంగా మరణించిన 20 మంది కుటుంబాలకు కోటి రూపాయల చొప్పున సహాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనట్లయితే దేశవ్యాప్తంగా మరింత ఉధృతంగా ఉద్యమాలు వస్తాయని ఆయన అన్నారు. పార్టీ జిల్లా నాయకులు హలావత్ లింగ్యా అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో పార్టీ డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు మోకాళ్ళ మురళీకృష్ణలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పార్టీ, ప్రజాసంఘాల నాయకులు నేతకాని రాకేష్, రామగిరి బిక్షం, ఏపూరి వీరభద్రం, సామ పాపయ్య, పర్వత కోటేష్, మున్విత, భూక్యా రాము, కుక్కమూడి యాకయ్య, పట్టాభి మల్లేశం, సురేష్, లింగన్న,కొదుమూరి నాగేశ్వరరావు,సజ్జ జలంధర్ తదితరులు పాల్గొన్నారు..